
దండేపల్లి : తాళ్లపేటలో 'అయ్యా,, నా ఓటు నీకే' అంటున్న వృద్ధురాలు...


నస్పూర్ : కార్మిక వాడలో నిర్వహించిన ప్రచార సభలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే దివాకర్‌రావు

# కాంగ్రెస్‌ను నమ్మితే గోసపడుతాం..

- అభివృద్ధి చేశాం..ఆదరించండి
- మంచిర్యాల బీఆర్‌ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే నడిపెల్లి దివాకర్‌రావు
- తాళ్లపేటలో ఎమ్మెల్యేకు అపూర్వ స్వాగతం..
- తాళ్లపేట, రాజంపేట, ముత్యంపేట గ్రామాల్లో ఇంటింటా ప్రచారం


దండేపల్లి : తాళ్లపేట ర్యాలీలో పాల్గొన్న ఎమ్మెల్యే దివాకర్‌రావు

దండేపల్లి, నవంబర్16: కాంగ్రెస్‌ను నమ్మితే అందరం గోసపడుతామని, గ్రామాలను అన్ని రకాలుగా అభివృద్ధి చేశామని, మరింత అభివృద్ధి జరగాలంటే రానున్న ఎన్నికల్లో ప్రతి ఒక్కరూ బీఆర్‌ఎస్‌కు మద్దతుగా కారు గుర్తుకు ఓటేయాలని మంచిర్యాల ఎమ్మెల్యే నడిపెల్లి దివాకర్‌రావు ప్రజలను కోరారు. దండేపల్లి మండలంలోని తాళ్లపేట, రాజుగూడ, కుంటలగూడ, ముత్యంపేట, కొర్విచెల్మ గ్రామాల్లో గురువారం ఇంటింటికీ తిరుగుతూ ప్రచారం చేశారు. పలువురు బీఆర్‌ఎస్ పార్టీలో చేరగా ఎమ్మెల్యే గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. కాంగ్రెస్‌కు నమ్మి ఓటేస్తే గోసపడుతామన్నారు. అన్ని వర్గాల సంక్షేమ పథకాలు అందించిన బీఆర్‌ఎస్‌ను గెలిపించుకోవాలన్నారు. కాంగ్రెస్ పాలనలో ఈ అభివృద్ధి ఎప్పుడైనా కనిపించిందా ? అని ప్రజలను అడిగారు. ఇప్పటికే గ్రామాలను ఎంతో అభివృద్ధి చేశామని, మరింత అభివృద్ధి జరగాలంటే ఈ నెల 30న జరిగే ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటేసి భారీ మెజార్టీతో గెలిపించాలన్నారు. రాష్ట్రంలో రానున్నది కేసీఆర్ సర్కారే అన్నారు. మంచిర్యాలలో కూడా కారు గుర్తు గెలిస్తే మంచి జరుగుతుందన్నారు.అవినీతిపరులు, కబ్జా కోరులకు ఇక్కడ స్థానం లేదన్నారు. రాజుగూడలో గుస్సాడీ బృందాలతో మాట్లాడారు. అనంతరం ఆదివాసీ దైవాలకు పూజలు చేసి, మొక్కులు చెల్లించుకున్నారు. ఈ కార్యక్రమంలో డీసీఎమ్మెస్ చైర్మన్ తిప్పని లింగయ్య, రైతు బంధు సమితి జిల్లా కన్వీనర్ గురువయ్య, లక్సెట్టిపేట జడ్పీటీసీ ముత్తె సత్తయ్య, వైస్ ఎంపీపీ అనిల్, పీఏసీఎస్ చైర్మన్ కాసనగొట్టు లింగన్న, బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు చుంచు శ్రీనివాస్, స్థానిక నాయకులు ఉస్మాన్‌ఖాన్, నజీర్, మంత్రి దేవయ్య, అబ్దుల్ నబి, కేఆర్ పోచయ్య, కోట రవి, ఆయా గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, యూత్ నాయకులు, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

**బీఆర్‌ఎస్‌తోనే అభివృద్ధి, సంక్షేమం..**

మంచిర్యాలటౌన్, నవంబర్ 16: బీఆర్‌ఎస్‌తోనే అభివృద్ధి, మరిన్ని సంక్షేమ పథకాలు సాధ్యమని మంచిర్యాల మున్సిపల్ 16వ వార్డు కౌన్సిలర్ బోరిగం శ్రీనివాస్ అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా మంచిర్యాల బీఆర్‌ఎస్ అభ్యర్థి నడిపెల్లి దివాకర్‌రావు తరపున ఆయన ఇంటింటా ప్రచారం చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు రామగిరి రాజాబాబు, వార్డు యూత్ ప్రెసిడెంట్ రగళ్ల గోపి, మహిళా ప్రెసిడెంట్ సమ్మెట అర్చన, సదానందం, డాక్టర్ చారి, హనుమంతు, తదితరులున్నారు.


**సింగరేణి కార్మికుల సంక్షేమాభివృద్ధికి సీఎం కేసీఆర్ కృషి**

సీసీసీ నస్పూర్, నవంబర్ 16: సింగరేణి కార్మికుల సంక్షేమాభివృద్ధికి సీఎం కేసీఆర్ కృషి చేశారని, మరోసారి బీఆర్‌ఎస్ పార్టీని గెలిపిస్తే కార్మికులకు మరిన్ని హక్కులు, సౌకర్యాలు కల్పిస్తారని మంచిర్యాల నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి నడిపెల్లి దివాకర్‌రావు పేర్కొన్నారు. గురువారం కొత్త నాగార్జునకాలనీలో మూడు వార్డుల ఎన్నికల ప్రచార సభను నిర్వహించారు. నస్పూర్ మున్సిపాలిటీ పరిధిలోని 1, 12, 13 వార్డులకు చెందిన ప్రజలు, సింగరేణి కార్మికులు వారి కుటుంబ సభ్యులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. ఈ సందర్భంగా దివాకర్‌రావు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో జాతీయ సంఘాలు పోగొట్టిన వారసత్వ ఉద్యోగాలను కారుణ్య పేరుతో సీఎం కేసీఆర్ పునరుద్ధరించారని, సింగరేణిలో వేలాది మంది యువకులకు ఉద్యోగాలు లభించాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణ పార్టీ అధ్యక్షుడు అక్కూరి సుబ్బయ్య, కార్యదర్శి మేరుగు పవన్, కౌన్సిలర్లు బండి పద్మ, బేర సత్యనారాయణ, టీబీజీకేఎస్ నాయకులు కేతిరెడ్డి సురేందర్‌రెడ్డి, అన్నయ్య, వెంగల కుమారస్వామి, పెట్టం లక్ష్మణ్, గోపాల్‌రెడ్డి, బీఆర్‌ఎస్ నాయకులు సయ్యద్ ఖాసీం, వేల్పుల రాజేశ్, బొడ్డు తిరుపతి, జక్కుల రాజేశం, బాకం నగేశ్, ఆకునూరి సంపత్‌కుమార్, తోట దుర్గాప్రసాద్, బండారి తిరుపతి, గుంట జగ్గయ్య, తిప్పని రామయ్య, పెరుమాళ్ల జనార్దన్, తదితరులు పాల్గొన్నారు.

**నస్పూర్‌లో ఇంటింటా ప్రచారం..**

నస్పూర్ మున్సిపల్ పరిధిలోని 11వ వార్డులో కౌన్సిలర్ జబీన్‌హైమద్ ఆధ్వర్యంలో నాయకులు, కార్యకర్తలు ప్రగతి నగర్, అభినవకాలనీల్లో ఇంటింటికీ తిరిగి ఎన్నికల ప్రచారం కొనసాగించారు. పార్టీ సీనియర్ నాయకులు మంద మల్లారెడ్డి, పానుగంటి సత్తయ్య మాట్లాడుతూ అభివృద్ధిలో నస్పూర్ మున్సిపాలిటీ దూసుకుపోతున్నదన్నారు. కొత్తగా ఏర్పడిన కాలనీల్లో మౌలిక సదుపాయాల కల్పనకు కృషి చేశామని, మరిన్ని అభివృద్ధి పనులు జరగాలంటే ప్రజలంతా మరోసారి బీఆర్‌ఎస్‌కు ఓటు వేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు భూపతి మధూకర్, గర్నె రామస్వామి, మాడుగుల స్వామిదాస్, కాటం రాజు, కృష్ణారావు, మాడుగుల కిరణ్, సోహైల్, నిమ్మతి సమ్మయ్య, స్వామి, మాసు మల్లేశ్, రాజు, తదితరులున్నారు.

**కాంగ్రెస్, బీజేపీ నాయకుల మాటలు నమ్మద్దు..**


మంచిర్యాలలోని రెడ్డికాలనీలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే దివాకర్‌రావు

మంచిర్యాలటౌన్, నవంబర్ 16: ఎన్నికల సమయంలో మీ ముందుకు వచ్చి నోటికొచ్చినట్లు మాట్లాడుతున్న కాంగ్రెస్, బీజేపీ నాయకులు మాటలు నమ్మి మోసపోవద్దని ఎమ్మెల్యే నడిపెల్లి దివాకర్‌రావు ఓటర్లను కోరారు. గురువారం సాయంత్రం మంచిర్యాల పట్టణంలోని రెడ్డికాలనీలో 23, 24, 33 వార్డుల ప్రజలతో ఏర్పాటుచేసిన కార్నర్ మీటింగ్‌లో ఆయన మాట్లాడారు. ఎన్నికల వేళ ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలని, డబ్బులు, కానుకలు ఆశగా చూపి ఓట్లు దండుకోవాలని చూస్తున్న వారికి 30న జరిగే ఎన్నికల్లో ఓటుతోనే సమాధానం చెప్పాలని సూచించారు. తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి పనులు, అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ఆయన వివరించారు. బీఆర్‌ఎస్ పార్టీ అధికారంలో ఉన్నది కాబట్టే ప్రజలకు ఎంతో మేలు జరుగుతుందని, ఈ విషయాన్ని అందరూ గమనించాలని కోరారు. ఒకవేళ మీ ఓటు ఇతర పార్టీలకు వేస్తే మీరు కష్టాల్లో పడినట్లేనని, కరెంటు ఇవ్వరని, నీళ్లు ఇవ్వరని, పథకాలన్నింటికీ మంగళం పాడుతారని తెలిపారు. అంతకుముందు 60 ఏండ్లు పాలించిన మీరు ఏం చేశారని ఇతర పార్టీల నాయకులను నిలదీయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బీఆర్‌ఎస్ నాయకులు కార్యూరి చంద్రమౌళి, సిరిపురం శ్రీనివాస్, సుధీర్, మనోహర్‌రెడ్డి, కృష్ణ, ఎర్రం తిరుపతి, సాయి, అమ్జద్‌ఖాన్, సంజీవ్, కౌన్సిలర్ సుమతి, తదితరులున్నారు.


మంచిర్యాల టౌన్ : అశోక్‌రోడ్‌లో మహిళ ను ఓటు అభ్యర్థిస్తున్న కౌన్సిలర్ బోరిగం శ్రీనివాస్


సీసీసీ నస్పూర్ : 11వ వార్డులో ప్రచారం చేస్తున్న బీఆర్‌ఎస్ నాయకులు

## మంత్రి కేటీఆర్ సభకు ఏర్పాట్లు పూర్తి


ఏర్పాట్లను పరిశీలిస్తున్న ఖానాపూర్ అభ్యర్థి భూక్యా జాన్సన్‌నాయక్

జన్నారం, నవంబర్ 16 : జన్నారం మండల కేంద్రంలోని బస్టాండ్ సమీపంలో శుక్రవారం నిర్వహించే బహిరంగ సభకు ఏర్పాట్లను ఖానాపూర్ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి భూక్యా జాన్సన్ నాయక్, నాయకులతో కలిసి గురువారం పరిశీలించారు. సభకు నియోజకవర్గంలోని నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు, ప్రజలు పెద్ద సంఖ్యలో తరలిరావాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు పైడిపెల్లి రవీందర్‌రావు, పెంబి జడ్పీటీసీ జానుబాయి, ఎంపీపీ మాదాడి సరోజన, జడ్పీటీసీ ఎర్ర చంద్రశేఖర్, బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు గుర్రం రాజారాంరెడ్డి, జిల్లా ఎంపీటీసీల పోరం అధ్యక్షుడు మహ్మద్ రియాజొద్దీన్, మండల కో ఆప్షన్ సభ్యుడు మున్వర్‌అలీఖాన్, జిల్లా అధికార ప్రతినిధి సిటిమల భరత్‌కుమార్, జాడి గంగాధర్, ఫజల్‌ఖాన్, సులువ జనార్దన్, బాలసాని శ్రీనివాస్‌గౌడ్, సీపతి అనందం, వోలాల నర్సగౌడ్, కొత్త తిరుపతి తదితరులున్నారు.

## బీఆర్‌ఎస్‌లో 200 మంది చేరిక


బీఆర్‌ఎస్‌లో చేరిన వారితో ఖానాపూర్ అభ్యర్థి భూక్యా జాన్సన్‌నాయక్

జన్నారం, నవంబర్ 16 : జన్నారం మండల కేంద్రంలోని బీఆర్‌ఎస్ పార్టీ కార్యాలయంలోగురువారం ఖానాపూర్ ఎమ్మెల్యే అభ్యర్థి భూక్యా జాన్సన్‌నాయక్ సమక్షంలో వివిధ గ్రామాలకు చెందిన 200 మంది యువకులు, మహిళలు బీఆర్‌ఎస్‌లో చేరారు. వారికి భూక్యా జాన్సన్ నాయక్ పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించారు. ఖానాపూర్‌లో బీఆర్‌ఎస్ జెండాను ఎగురవేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పెంబీ జడ్పీటీసీ జానుబాయి, జన్నారం జడ్పీటీసీ ఎర్రచంద్రశేఖర్, ఎంపీపీ మాదాడి సరోజన, జిల్లా ఎంపీటీసీల ఫోరం అధ్యక్షుడు మహ్మద్ రియాజొద్దీన్, ఫజల్‌ఖాన్, మున్వర్ అలీఖాన్, సిటిమల భరత్‌కుమార్, రవీందర్‌రావు, జంగ రవి, నాయకులు కార్యకర్తలున్నారు.

## ధాన్యంతో వచ్చే వాహనాలకు అనుమతివ్వాలి

- అదనపు కలెక్టర్ మోతీలాల్

మంచిర్యాల అర్బన్, నవంబర్ 16 : 2023-24 వానా కాలం ధాన్యం కొనుగోళ్లు ప్రారంభమైన దృష్ట్యా జన్నారం మండలంలోని పలు ధాన్యం కొనుగోలు కేంద్రాల నుంచే వచ్చే లారీలకు అనుమతి ఇవ్వాలని జిల్లా అదనపు కలెక్టర్ సబావత్ మోతీలాల్ కోరారు. గురు వారం జన్నారం మండలం తపాల్‌పూర్ అటవీ చెక్ పోస్టు వద్ద గన్నీ బ్యాగులతో వస్తున్న లారీలను అటవీ అధికారులు నిలిపివేయడంతో అక్కడకు చేరుకున్న అదనపు కలెక్టర్ కొనుగోళ్లకు సంబంధించి అటవీ శాఖ డీఎఫ్‌వో శివ్ ఆశీష్ సింగ్‌తో పాటు ఎఫ్‌ఆర్‌వో పోచమల్లుతో ఫోన్‌లో మాట్లాడారు. రైతులు పండించిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల నుంచి రైస్ మిల్లులకు చేర్చే భారీ వాహనాలను అనుమతించాలని కోరారు. రైతులకు ఇబ్బంది లేకుండా అన్ని శాఖల అధికారులు సహకరించాలన్నారు. ఏయే కొనుగోలు కేంద్రానికి ఎన్ని లారీలు కేటాయించామనేది ముందుగానే తెలియజేస్తామని, ఆ వాహనాలకు ప్రత్యేక అనుమతివ్వాలన్నారు. అనంతరం అటవీ శాఖ చెక్ పోస్టు రికార్డులను పరిశీలించారు. ఎన్నికల నేపథ్యంలో అలర్ట్‌గా ఉండాలని సిబ్బందిని ఆదేశించారు.

## వాహనాల తనిఖీలు

లక్షెట్టిపేట, నవంబర్ 16: ఈనెల 30న జరిగే అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో రామగుండం సీపీ రెమా రాజేశ్వరి ఆదేశాల మేరకు లక్షెట్టిపేట సీఐ కృష్ణ ఆధ్వర్యంలో పట్టణంలో గురువారం పోలీసులు ముమ్మరంగా వాహనాలు తనిఖీ చేశారు. జాతీయ రహదారిపై పోలీసులు వాహనాలు ఆపి క్షుణ్ణంగా పరిశీలించడంతో పాటు వాహనాలు ఎటు వెళ్తున్నాయో వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఎన్నికల కోడ్ ఉల్లంఘణలో ఉన్నందున వాహనాలు తనిఖీ చేపడుతున్నట్లు సీఐ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సీఐ వెంట ఎస్‌ఐ లక్ష్మణ్, ఏఎస్‌ఐ రాజేందర్, పోలీసు సిబ్బంది ఉన్నారు.